# *అస్సాం నుంచి గుజరాత్ మరియు కర్నాటక నుంచి హర్యానా ః రాబోతున్న పండుగ సీజన్ కోసం తమ సరఫరా చైన్‌ను శక్తివంతం చేసిన ఫ్లిప్‌కార్ట్*

- దేశవ్యాప్తంగా 36 ఫుల్‌ఫిల్‌మెంట్ మరియు సార్టేషన్ కేంద్రాలు జోడించడం ద్వారా 10 మిలియన్ చదరపు అడుగుల ప్రాంగణం సమకూర్చుకోవడంతో పాటుగా 20 మిలియన్ క్యూబిక్ ఫీట్ల నిల్వ ప్రాంగణం అందుబాటులోకి తీసుకువచ్చింది.
- 1000కు పైగా డెలివరీ హబ్స్‌ను జోడించడం ద్వారా తుది మైలు డెలివరీని శక్తివంతం చేసింది. దేశంలోని మారుమూల ప్రాంతాలను సైతం చేరుకోవడంతో పాటుగా కిరాణాలతో తమ భాగస్వామ్యం మరింతగా విస్తరించింది.
- తమ సరఫరా చైన్స్ వ్యాప్తంగా 1,15,000 అదనపు సీజనల్ ఉద్యోగాలను 15% డైవర్శిటీ హైరింగ్‌తో సృష్టించింది.

బెంగళూరు, సెప్టెంబర్ 15,2021 ః భారతదేశపు దేశీయంగా వృద్ధి చెందిన ఈ–కామర్స్ మార్కెట్ ప్రాంగణం, ఫ్లిప్‌కార్ట్ దేశవ్యాప్తంగా తమ సరఫరా చైన్‌ను బలోపేతం చేసుకోవడం తో పాటుగా విస్తరించింది. రాబోతున్న పండుగ సీజన్ కోసం తమ సన్నాహాలను వేగవంతం చేయడంతో పాటుగా ఆన్‌లైన్‌లో వృద్ధి చెందుతున్న లక్షలాది మంది వినియోగదారుల అవసరాలను తీరుస్తూనే లక్షలాది మంది ఎంఎస్‌ఈలు, విక్రేతలు, కళాకారులు, కిరాణాల కోసం మార్కెట్ ప్రాప్యతకు మద్దతునందించనుంది. ఈ దిశగా ఫ్లిప్‌కార్ట్ 36 నూతన భారీ స్థాయి ఫుల్‌ఫిల్‌మెంట్ మరియు సార్టేషన్ కేంద్రాలను భారతదేశ వ్యాప్తంగా అస్సాం, చండీఘడ్, గుజరాత్, హర్యానా, కర్నాటక, మహారాష్ట్ర, ఒడిషా, పంజాబ్, రాజస్తాన్, తమిళనాడు, తెలంగాణా మరియు పశ్చిమబెంగాల్‌లలో ఏర్పాటుచేసింది.

దీనితో పాటుగా, ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు తమ తుది మైలు చేరికను సైతం శక్తివంతం చేసింది. దేశవ్యాప్తంగా అదనంగా మరో 1000 నూతన డెలివరీ హబ్స్ (డీహెచ్)లను జోడించింది. బిగ్ బిలియన్ డేస్ యొక్క సంక్లిష్టత మరియు వ్యాప్తికి సామర్థ్యం, నిల్వ, సార్టింగ్, ప్యాకేజింగ్, మానవ వనరులు, శిక్షణ, డెలివరీ పరంగా భారీ పెట్టుబడులు కావాల్సి ఉంది. ఇది ఈ పండుగ సీజన్‌లో అదనపు ఉద్యోగాలను సృష్టించనుంది. కిరాణాలతో తమ భాగస్వామ్యాన్ని సైతం ఫ్లిప్‌కార్ట్ తమ లాస్ట్ మైల్ డెలివరీ పార్టనర్‌షిప్ ప్రోగ్రామ్‌లో భాగంగా బలోపేతం చేసుకుంది. తద్వారా వారిని సాంకేతికాధారిత డిజిటల్ పర్యావరణ వ్యవస్థలో భాగం చేస్తుంది. ఈ సంవత్సరం

ఫ్లిప్‌కార్ట్ ప్రత్యక్షంగా 1,15,000 సీజనల్ ఉద్యోగాలను సృష్టించింది. వీటిలో 15% మహిళలు మరియు దివ్యాంగులు ఉంటారు.

దేశంలో సమ్మిళిత ఆర్థిక వృద్ధిలో ఈ-కామర్స్ పాత్ర గురించి కళ్యాణ్ కృష్ణమూర్తి, సీఈవో, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ మాట్లాడుతూ '' వినియోగదారులతో పాటుగా విక్రేతలకు సైతం ఒకేలా విలువ, ప్రాప్యతను తీసుకువచ్చే శక్తిగా ఉంది. దీనియొక్క సరఫరా చైన్ మౌలిక వసతులు మరియు సాంకేతికాధారిత డిజిటల్ పర్యావరణ వ్యవస్థలు లక్షలాది నూతన ఉద్యోగాలు సృష్టించడంలో మరియు ఆధారపడతగిన, సాంకేతికాధారిత మార్పును సంప్రదాయ వేర్‌హౌసింగ్‌కు తీసుకురావడంలో, లక్షలాది స్థానిక విక్రేతలు,ఎంఎస్ఎంఈలు, కిరాణాలు, రైతులు, బీద వర్గాలు జాతీయ మార్కెట్‌లను చేరుకోవడంలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తాయి. భారతదేశానికి అపార అవకాశాలను సృష్టించడంలో ఆధారంగా ఫ్లిప్‌కార్ట్ ఉండటంతో పాటుగా పరిశ్రమ, ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించడం, మా విక్రేతలు, ఆర్టీషియన్లు, చేనేత కారులు దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం చేరుకోవడంలో సహాయపడుతున్నాం. మౌలిక వసతుల సృష్టి, ఉపాధి కల్పన, వ్యవస్థాపక వాతావరణ సృష్టి పరంగా గణనీయమైన ప్రభావం చూపడానికి కట్టుబడి ఉన్నాము'' అని అన్నారు.

ఈ పండుగ సీజన్‌లో సరఫరా చైన్‌ను విస్తృతం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. తద్వారా వస్తు రవాణా ఎలాంటి ఇబ్బంది లేకుండా దేశవ్యాప్తంగా జరుగుతుందనే భరోసా కలుగడంతో పాటుగా భారతదేశ వ్యాప్తంగా లక్షలాది మంది విక్రేతలకూ సహాయపడుతుంది. అంతేకాకుండా అసాధారణ వినియోగదారుల అనుభవాలను అందించేందుకు సైతం ఇది సహాయపడుతుంది. సరఫరా చైన్ విస్తరణ పరంగా ఫ్లిప్‌కార్ట్ యొక్క ప్రయత్నాలు ఓ వైపు విక్రేతలకు సహాయపడుతుంటే, మరో వైపు దేశ వ్యాప్తంగా లక్షలాది ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతున్నాయి.

తమ సరఫరా చైన్ నెట్‌వర్క్ వ్యాప్తంగా తమ ఉద్యోగుల భద్రత మరియు సంక్షేమానికి ఫ్లిప్‌కార్ట్ అత్యధిక ప్రాధాన్యతను అందిస్తుంది.దీనిలో భాగంగా తమ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు టీకాలను అందించడంతో పాటుగా కోవిడ్-19 మార్గదర్శకాలను అనుసరిస్తుంది

*2021 సంవత్సరం కోసం అత్యంత కీలకమైన సరఫరా చైన్ విస్తరణ ప్రయత్నాలలో:*

- వినియోగదారులు వేగవంతమైన డెలివరీలను పొందడంలో సహాయపడేందుకు 100కు పైగా ఫెసిలిటీలను బ్రాండ్ భాగస్వాములు జోడించారు.
- కిరాణాలను ప్రత్యామ్నాయ డెలివరీ భాగస్వాములుగా చేయడంలో భాగంగా ఒక లక్ష కిరాణా భాగస్వాములు నెట్‌వర్క్‌లో చేరిక
- దేశవ్యాప్తంగా ఎన్నో తృతీయ పక్షలాజిస్టిక్స్ భాగస్వాములతో కలిసి పనిచేయడం ద్వారా వేగవంతమైన డెలివరీలను సృష్టించడంతో పాటుగా పరోక్ష ఉద్యోగావకాశాలనూ సృష్టించనున్నారు.

- జీవెస్ ద్వారా 17,700 పిన్‌కోడ్స్ వ్యాప్తంగా వినియోగదారులకు సేవలు, మొబైల్స్, భారీ అప్లయెన్సస్, ఫర్నిచర్, ఐటీ పెరిఫారెల్స్ కోసం 8వేల మంది శిక్షణ పొందిన సర్వీస్ టెక్నీషియన్లు

గత కొద్ది నెలలుగా ఈ-కామర్స్ అత్యంత కీలకమైన పాత్రను వ్యాపారాల పునరుద్ధరణలో పోషించడంతో పాటుగా విక్రేతలు తమ ఆర్థిక రికవరీ, వినియోగదారులకు ఆయా ఉత్పత్తులను సురక్షితమైన మరియు శానిటైజ్డ్ పద్ధతిలో డెలివరీ చేయడానికి, స్థానిక ఉపాధి కల్పనలో బహుళ ప్రభావాన్ని సృష్టించడానికి సహాయపడింది. ఈ పండుగ సీజన్ కోసం ఫ్లిప్‌కార్ట్ నుంచి పెట్టుబడులు ఈ మొత్తం వ్యవస్థకు మరింత ప్రయోజనం కలిగించే రీతిలో ఉన్నాయి.

*ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ గురించి:*

భారతదేశంలో అగ్రశ్రేణి డిజిటల్ కామర్స్ సంస్థలలో ఒకటి ఫ్లిప్‌కార్ట్ గ్రూప్. దీని గ్రూప్ కంపెనీలలో ఫ్లిప్‌కార్ట్, మింత్రా, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్, క్లియర్ ట్రిప్ భాగంగా ఉన్నాయి. భారతదేశంలో సుప్రసిద్ధ పేమెంట్స్ యాప్ ఫోన్‌పేలో కూడా ప్రధానమైన వాటాను ఈ గ్రూప్ కలిగి ఉంది.

2007లో ప్రారంభమైన ఫ్లిప్‌కార్ట్, కోట్లాది మంది వినియోగదారులు, అమ్మకందారులు, చిరు వ్యాపారులను భారతదేశపు ఈ-కామర్స్ విప్లవంలో భాగంగా చేసింది. నమోదిత వినియోగదారుల సంఖ్య 350 మిలియన్లు మరియు 80కు పైగా విభాగాలలో 150 మిలియన్ ఉత్పత్తులను అందిస్తుంది. భారతదేశంలో ఈ-కామర్స్‌ను ప్రజాస్వామ్యీకరించడంలో మా ప్రయత్నాలలో, ప్రాప్యత మరియు స్థోమతను చేరువ చేయడం, వినియోగదారులకు ఆహ్లాదం కలిగించడం, ఈ పర్యావరణ వ్యవస్థలో లక్షలాది ఉద్యోగాలను సృష్టించడం మరియు నవీనతరపు వ్యవస్థాపకులకు మరియు ఎంఎస్ఎంఈలకు సాధికారిత కల్పించడం వంటివి పరిశ్రమలో ఎన్నో నూతన ఆవిష్కరణలు చేయడానికి మాకు స్ఫూర్తి కలిగింది. క్యాష్ ఆన్ డెలివరీ, నో కాస్ట్ ఈఎంఐ, ఈజీ రిటర్న్స్ వంటి వినియోగదారులకు అనుకూలమైన సేవల ద్వారా ఆన్‌లైన్ షాపింగ్‌ను మరింత అందుబాటులోకి లక్షలాది మంది భారతీయులకు ఫ్లిప్‌కార్ట్ తీసుకువచ్చింది. తమ గ్రూప్ కంపెనీలతో కలిసి ఇప్పుడు సాంకేతికతతో భారతదేశంలో వాణిజ్యంను మార్చడానికి ప్రయత్నిస్తుంది.

For more information, please write to media@flipkart.com